TIMES OF VARTHA (08-04-24)_times of varha main (13-2).qxd 4/8/2024 6:35 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 08 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 273 | పేజీలు 06 | వెల : 6/-


# దర్జాగా ఇసుక అక్రమ రవాణా!

- మూసీ నదిలో ఇసుక తోడేళ్లు
- మండల కేంద్రంలో నిత్యం యథేచ్ఛగా ఇసుక రవాణా
- అడ్డు అదుపులేక ఇసుక మాఫియా ఆగడాలు
- కార్యాలయాలకే పరిమితం అవుతున్న మైనింగ్, రెవెన్యూ అధికారులు!
- చోద్యం చూస్తున్న పోలీస్ యంత్రాంగం
- పోలీసులకు క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ముడుపుల చెల్లించాల్సిందే!
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న జిల్లా అధికారులు!
- అనుమతులు ఒక్క ట్రిప్పుకు నడిపించేది సుమారు పది ట్రిప్పులు
- మండలంలో పట్టించుకోని యంత్రాంగం








టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతంలో ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అనుమతులు లేకుండా ఇసు క ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున ఇసుక తరలి పోతోంది. ఇంత జరుగుతున్న రెవెన్యూ, మైనింగ్ పోలీస్ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. నిబంధనలను తుంగలో తొక్కి వాగులు వంకలను అడ్డాగా చేసుకొని తవ్వకాలు జరుపుతున్నారు. జాజిరెడ్డి గూడెం మూసీ పరివాహక ప్రాంతంలో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని తదితర గ్రామాలకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. రాత్రి వేళలో పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుపుతున్నారు. ఆయా ప్రాంతాల పోలీస్ యంత్రాంగం ఇసుక అక్రమ రవాణా ద్వారా ఇప్పటికే లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకోని పై అధికారులకు మామూళ్లు ముట్ట చెప్పడంతో ఆడిందే ఆట..పాడిందే పాటగా... కొన సాగుతోంది. వాగులో ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. మామూళ్లకు అలవాటు పడి విచ్చలవిడిగా ఇసుకను తోడేస్తుండడంతో భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపో యే ప్రమాదం ఉంది.

### కన్నెత్తి చూడని అధికారులు...!

ఇసుకాసురులు రెచ్చిపోతున్న ఇటు రెవెన్యూ అటు మైనింగ్ పోలీస్ అధికారులు కన్నెత్తి చూడటం లేదు ఉన్నతాధికారులకు అజ్ఞాత వ్యక్తులు సమాచారం అందించే సమయంలో మాత్రం హడావుడి చేసి తర్వాత అక్కడ ఏమీ జరగలేనట్లు మిన్నకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక రవాణా చేయాలంటే ప్రభుత్వా అనుమతులు అవసరం అలాంటిదేమీ లేకుండానే అక్రమార్కులు పోలీస్, రెవిన్యూ మైనింగ్ అధికారుల సహకారంతో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగిస్తూ లక్షల రూపాయలు వెనుకేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల చేతివాటం ప్రదర్శిస్తుండడంతో ఇసుకాసురుల పని 'మూడు పువ్వులు..ఆరు కాయలుగా' ఉంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరు తున్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి



పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్

ఇసుక వనరులకు నిలయమైన జాజిరెడ్డిగూడెం గ్రామం మూసి వాగును అక్రమార్కులు తోడేస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు అధికారులు వ్యవరించడంతో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇసుకను తవ్వడం మూలంగా భూగర్భ జలాలు అట్టడుగుపోతున్నాయి. దీని మూలంగా రైతాంగం వ్యవసాయం చేసుకోవడానికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతున్నటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. పోలీస్ యంత్రాంగం, రెవెన్యూ యంత్రాంగం అవసరం ఉన్నవాటికి మాత్రమే పర్మిషన్ ఇచ్చి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

# గెలుపే లక్ష్యంగా పని చేయండి

### సికింద్రాబాద్, వరంగల్ నియోజకవర్గాల నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో 14 పార్లమెంటు నియోజకవర్గాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. మన గురి తప్పకూడదని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం సహకరించుకుంటున్నా యని చెప్పారు. ఆ రెండు పార్టీలను ఓడిం చేందుకు రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి పని చేయాలన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సికింద్రా బాద్, వరంగల్ నియోజకవర్గాలకు చెందిన ముఖ్యనేతలతో వేర్వేరుగా సమావేశమ య్యారు. ఆయా నియోజవర్గాల్లో అనుసరిం చాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా సాధించలేదన్నారు. వచ్చే పార్ల మెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాల న్నారు. కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌కు చేసిందేమీ లేదని విమర్శిం చారు. ఈ ప్రాంతంలో ఎన్నో పెండింగ్ సమ స్యలున్నాయనీ, అయినా ఆయన పట్టించు కోలేదన్నారు. వరంగల్ నియోజకర్గం అభ్యర్థి ని ఓడిస్తామంటూ బీఆర్ఎస్ నేతలు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. వర ంగల్ నియోజకవర్గం సమావేశంలో మంత్రి కొండా సురేఖ,సీఎం సలహాదారు వేం నరేం దర్‌రెడ్డి, అభ్యర్థి కడియం కావ్య, ఎమ్మె ల్యేలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు. సికిం ద్రాబా ద్ సమావేశంలో అభ్యర్థి దానం నాగేందర్, అసెంబ్లీల్లో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అజహరుద్దీన్, విజయారెడ్డి, ఆదం సంతోష్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఫిరోజ్‌ఖాన్, రోహిన్‌రెడ్డి, నీలిమా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల జీవితాలతో ఆడుకోవద్దు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కరువు వచ్చిందే కేసీఆర్ చేసిన పాపాల వల్లేనని, శవరాజకీయాలతో రైతుల జీవితాలతో ఆడుకో వద్దని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆది వారం జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. పదేళ్లలో ఫాంహౌసకే పరిమితమైన కేసీఆర్ ఇప్పుడు పొలంబాట పేరుతో బయటకు వచ్చి రైతులకు మాయ మాటలు చెప్పి రైతులను అమోమయంలో పెడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో పార్ల మెంట్ ఎన్నికల్లో 14 సీట్ల కంటే ఎక్కువ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదన్నారు. బిడ్డ జైలుకు పోయి ట్యాపింగ్ కేసులు బయటకు రావడంతో కుటుంబమంతా ఎక్కడ జైలుకు పోతారన్న భయంతో ప్రజలను డైవర్ట్ చేయటానికే పొలంబాట అంటూ మొదలుపెట్టారని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కట్టలేదని, రేషనకార్డు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ఆరు వేల స్కూళు మూత పడ్డాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లో 30 వేల పోస్టులతో డీఎస్సీ నోటిపికే షనతో పాటు గ్రూప్-1 ప్రకటించామని తెలిపారు. రైతులు అప్పులపాలై చనిపోయారన్నది అవాస్తవమ న్నారు. పంట ఎండిపోయిన వాటి లెక్కలు తీసి రైతుల కు నష్ట పరి హారం అందిస్తామన్నారు. రూ.50 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేసేందుకు సీఎం రేవంతరెడ్డి నిర్ణయించారని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు విష యంలో రూ.7వేల కోట్లకు కేసీఆర్ కమీషన్లు తీసుకున్నాడని, తెలంగాణ రూపురేఖలు మార్చేలా ఔటర్ రింగ్‌రోడ్డు సమాంత రంగా రూ.30 వేల కోట్లతో రీజనల్ రింగురోడ్డు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అం దుకు సంబంధించిన టెండర్లు త్వరలో పిలుస్తామ న్నారు. ఇసుక విక్రయించగా వచ్చిన సొమ్ముతో మూడు వేల ఓట్లతో జగదీషరెడ్డి గెలిచాడని, అది గెలుపే కాదన్నారు. రూ.2వేల కోట్లు ఖర్చుపెడితే ఎస్ఎల్‌బీసీ పూర్తయ్యేదని, ఎంత కరువు వచ్చినా రైతులకు నీళ్లు ఉ ండేవన్నారు. డిండి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదో కేసీఆర్ చెప్పాలన్నారు. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థులను 40, 50వేల మెజార్టీతో గెలిపిం చారన్నారు. సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ట్యాపింగ్ తొలి బాధితుణ్ని నేనే

### ట్యాపింగ్ తొలి బాధితుణ్ని నేనే.. దాని వల్లే ఈ పరిస్థితిలో ఉన్నా కేసీఆర్ పీడపోవాలని కాంగ్రెస్‌కు పట్టం.. వాళ్లదీ అదే తరహా పాలన : ఈటల రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫోన్ ట్యాపింగ్‌లో మొదటి బాధితుడిని నేనే. నా ఫోన్, నా కుటుంబ సభ్యులు, డ్రైవర్, వంట మనుషుల నుంచి ప్రతి ఒక్కరి ఫోన్ ట్యాప్ చేశారు. దాని వల్లే నేను ఈ పరిస్థితిలో ఉన్నా' అని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. అమీర్‌పేటలోని ఓ హోటల్ లో ఆదివారం నిర్వహించిన మీట్ ద ప్రెస్‌లో ఈటల మాట్లాడారు. కేసీఆర్ తన క్యాబినెట్ లోని 17 మంది మంత్రులను కూడా నమ్మలేదని.. వాళ్ల ఫోన్లు, భార్య భర్తల సంభాషణలు కూడా విన్నారని ఆరోపించారు. ట్యాపింగ్ వల్ల కాపురాలు కూలిపోయాయని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం గెలిచిన ఎమ్మె ల్యేలను కాదని.. ఓడిన ఎమ్మెల్యేలతో ప్రారంభోత్సవాలు జరిపించిందని.. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా అలాగే చేస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పీడ విరగడ కావాలని ప్రజలు కాంగ్రెసకు ఓటేశారని.. అయితే వారు కూడా కేసీఆర్ పాలననే కొనసాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేశారని చెబుతున్న కాంగ్రెస్.. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తుందని ప్రశ్నించారు. ధరణి సమస్యలు అలాగే ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని.. వీటిపై సమగ్ర దృష్టి పెట్టి రైతులను ఆదుకోవా లన్నారు. జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎవరినీ వరించని అదృష్టం రేవంత్‌ను వరించిందని తెలిపారు.